




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

మంగళవారం 20 జనవరి 2026


## గ్రామాల్లో బెల్ట్ షాపుల మోత

# గొడవలు, ప్రమాదాలు!



**కొండాపూర్ మేజర్ న్యూస్**

గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ షాపులు, కల్తీ కల్లు విక్రయాలు ప్రజల జీవన భద్రతను ప్రమాదంలోకి నెట్టుతున్నాయి. కిరాణా దుకాణాలు, కల్లు దుకాణాలలో, గల్లీ గల్లీలో ఎక్కడపడితే అక్కడ మద్యం విక్రయాలు జరుగుతుండటంతో గ్రామాల్లో నిత్యం గొడవలు, రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయి.పతి గ్రామంలో సులభంగా లిక్కర్ లభించడంతో మద్యం మత్తులో వాహనాలు నడిపే ఘటనలు అధికమవుతున్నాయి. ప్రధాన కూడళ్లు, పట్టణంమండలాలను కలిపే రహదారులపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

మిగతా 2 లో..

## నిష్పక్షపాతంగా గ్రామాల్లో పని చేయాలి

11 లో..

## దేశ సాంకేతిక, ఆర్థికాభివృద్ధికి ఊతమిస్తున్న డ్రోన్లు

8 లో..

## మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం

# ప్రభుత్వం కృషి

స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక పథకాలు.

పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణాలు.

అలాగే అర్హులైన వారికి ఇందిరమ్మ చీరల పంపిణీ.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థికప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క.



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**

మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక పథకాల ద్వారా విస్తృతంగా చేయూత అందిస్తున్నదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థికప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈ క్రమంలో వడ్డీ లేని రుణాల పథకంలో భాగంగా పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణాలు, అలాగే అర్హులైన వారికి ఇందిరమ్మ చీరల పంపిణీ



మిగతా 2 లో..

## శాస్త్రీయ ఆవిష్కరణలతో అభివృద్ధి దిశగా కొత్త భవిష్యత్తు వైపు

# పయనిస్తున్న భారత్

- దేశ అభివృద్ధికి సాంకేతికతే వెన్నుదన్ను
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య




**రామచంద్రాపురం: మేజర్ న్యూస్**

నేటి విద్యార్థులు తమ ఆవిష్కరణలు, సృజనాత్మక ఆలోచనలతో భవిష్యత్‌లో దేశ అభివృద్ధికి

మిగతా 2 లో..

## సంసద్ ఖేల్ మహోత్సవ్ బహుమతుల ప్రధానోత్సవం లో పాల్గొన్న ఎంపీ రఘు నందన్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



మిగతా 2 లో..

## పదవతరగతి లో శత శాతం

# ఉత్తీర్ణత సాధించాలి

స్పీడప్ గా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు జరగాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



12 లో..

## మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం

# ప్రభుత్వం కృషి

(మొదటి పేజీ తరువాయి..)

కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్‌లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, మెప్మా అధికారులు, బ్యాంకు అధికారులతో వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల మంజూరు, అర్హులైన సంఘ సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మహిళా సంఘాలలో సభ్యులు కాని అర్హులైన వారిని రేషన్ కార్డుల ఆధారంగా గుర్తించాలని, పంపిణీ కార్యక్రమంలో ఎలాంటి రద్దీ లేదా అవ్యవస్థలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ రామాచారి, ఈడీఎస్సీ కార్పొరేషన్ ప్రతినిధులు, డీఎంసీ మల్లేశ్వరి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ ఆవిష్కరణలతో అభివృద్ధి దిశగా కొత్త భవిష్యత్తు వైపు పయనిస్తున్న భారత్



(మొదటి పేజీ తరువాయి..)

దోహదపడే రేపటి శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. రామచంద్రాపురం మండలం కొల్లూరు గాడియం ఇంటర్నేషనల్ స్కూల్ క్యాంపస్ లో ఏర్పాటు చేసిన దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన 2026ను శనివారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, టీజీఐఐసీ చైర్‌పర్సన్ తూర్పు నిర్మల జయప్రకాష్ రెడ్డి, ఎస్సీఈఆర్‌టీ డైరెక్టర్ రమేష్, విఐటిఎం డైరెక్టర్ సాదు భాస్కర్, విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ తరహా వైజ్ఞానిక ప్రదర్శనలనునిర్వహిస్తున్నట్లు తెలిపారు. దక్షిణ భారతదేశంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల నుండి వచ్చిన విద్యార్థులు తమ రాష్ట్రాలకు ప్రతినిధ్యం వహిస్తూ పాల్గొనడం గర్వకారణమన్నారు. ప్రతి విద్యార్థి తన విజ్ఞానం, ఆలోచనలతో దేశ భవిష్యత్తును నిర్మించే ప్రతినిధిగా ఎదగాలని ఆకాంక్షించారు. సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు ప్రదర్శిస్తున్న పలు శాస్త్రీయ ప్రయోగాలు వారి సృజనాత్మకతకు నిదర్శనమని తెలిపారు. నేటి పిల్లలు ప్రశ్నించే మనస్తత్వంతో శాస్త్రీయ ఆలోచనలతో ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు.భారతదేశ అభివృద్ధిలో శాస్త్రీయ ఆవిష్కరణల పాత్ర అత్యంత కీలకమని, భవిష్యత్ భారత్ శాస్త్రసాంకేతికత ఆధారంగా ముందుకు సాగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రైజింగ్2047 విజన్ లో శాస్త్రీయ దృక్పథాన్ని ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు.

అనుభవాత్మక విద్య ద్వారా శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని, ఇది కేవలం పాఠశాలలకే కాకుండా పాలిటెక్నిక్ కళాశాలలు, ఐటీఐలు, అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ల వరకు విస్తరించాలన్నారు. ఈ తరహా సైన్స్ ఫెయిర్లు విద్యార్థుల్లో నేర్చుకునే తపనను పెంపొందిస్తాయని తెలిపారు. ప్రదర్శనలో పాల్గొన్న ప్రతి విద్యార్థి ప్రతి ఎగ్జిబిట్‌ను పరిశీలించి, నేర్చుకుని, అనుభవం పొందాలని సూచించారు. నేటి విద్యార్థులు చేస్తున్న చిన్న చిన్న ఆవిష్కరణలే రేపటి భారతదేశానికి మార్గనిర్దేశం చేసే గొప్ప శాస్త్రవేత్తలను తీర్చిదిద్దుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతో పాటు వైజ్ఞానికంగా ముందంజలో ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అన్ని వసతులతో కూడిన విద్యా సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దేశ అభివృద్ధికి సాంకేతికతే వెన్నుదన్నుగా నిలుస్తుందని, విద్యార్థులు శాస్త్రీయ నైపుణ్యాలు పెంపొందించుకుని మరింత ఎదగాలని సూచించారు. విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ మాట్లాడుతూ.. ఎస్సీఆర్టీ, విఐటిఎం, విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం సహకారంతో ఈ వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శనలో ఇండివిడ్యువల్, గ్రూప్, టీచర్లకు సంబంధించిన 199 ఎగ్జిబిట్లు, అలాగే 24 ఎన్‌జీఓల సైన్స్ స్టాళ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 400 మందికి పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొంటుండగా, ప్రతిరోజూ సుమారు 4 వేల మంది పాఠశాల విద్యార్థులు ఈ ప్రదర్శనను వీక్షించేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అంతకుముందు వివిధ పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, కార్పొరేటర్ పుష్ప నగేష్, అడిషనల్ కలెక్టర్ పాండు, గాడియం స్కూల్ ప్రిన్సిపల్ కీర్తి రెడ్డి, సీఈఓ రామకృష్ణారెడ్డి, విద్యాశాఖ ఆర్జేడీలు సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ నాయక్, జూరీ సభ్యులు, డీఈఓ వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, గైడ్ టీచర్లు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యాశాఖ అధికారులు, ఎంఈఓలు, తదితరులు పాల్గొన్నారు.



# సంసద్ ఖేల్ మహోత్సవ్ బహుమతుల ప్రధానోత్సవం లో పాల్గొన్న ఎంపీ రఘు నందన్

(మొదటి పేజీ తరువాయి..)

సోమవారం సంగారెడ్డి లోని స్టేడియం గ్రౌండ్ లో సంసద్ ఖేల్ మహోత్సవ్ లో భాగంగా మూడు రోజులపాటు కొనసాగిన ,క్రీడలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ఎంపీ రఘునందన్ అందజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. గెలుపు ఓటములను సమానంగా తీసుకుని భవిష్యత్తుకు బాటలు వేయాలని క్రీడాకారులకు సూచించారు. సంగారెడ్డి లో గత 20 సంవత్సరాలుగా ఉన్న నాయకులు సంగారెడ్డి అభివృద్ధి కి కృషి చేయలేదని ఆరోపించారు అంబేద్కర్ గ్రౌండ్ ని చూస్తేనే అదిఅర్థమవుతుంది అన్నారు. నాయకులు మాట్లాడితే వందలు వేల కోట్లు అంటూ మాటలు కోటలు దాటుతాయి కాని అభివృద్ధి శూన్యమని అన్నారు. వారికి యువత భవిష్యత్తు పట్ల, సంగారెడ్డి ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే గ్రౌండ్ ని చూసి మాట్లాడాలని , గ్రౌండ్ లో ఉన్న సౌకర్యాలు చూస్తేనే వారికి ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందని గతంలో ఉన్న సౌకర్యాలు కూడా లేకపోవడం ,రోజురోజుకు పరిస్థితి దిగజారిపోయింది అన్నారు. చుట్టుపక్కల ఎన్నో భారీ పరిశ్రమలు ఉన్న వారిని సమన్వయం చేసి అభివృద్ధికి కృషి చేయలేదని ఆరోపించారు .సంగారెడ్డి నుండి తరలిపోయిన క్యాంటీన్ ను తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. శారీరక శ్రమ లేకపోవడంతో డయాబెటిస్, క్యాన్సర్ వంటి వ్యాధులు ప్రబలుతున్నాయని దీనిని దృష్టిలో పెట్టుకొని సంసద్ ఖేల్ మహోత్సవ్ తీసుకురావడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం ఎన్నికలు ఉండడంతో సరిగా నిర్వహించుకోలేకపోయామని, వచ్చే సంవత్సరం మరింత అద్భుతంగా నిర్వహించుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ కబడ్డీ క్రీడాకారుడు ,కబడ్డీ కోచ్ శ్రీనివాసరెడ్డి ,ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఎల్లయ్య ,రాజేశ్వరరావు దేశ్పాండే, కొండాపురం జగన్, మందుల నాగరాజు,వాసు, ద్వారక రవి, పవన్ ఫిజికల్ డైరెక్టర్లు మచ్చేందర్, కృష్ణ ,సుభాష్ గౌడ్, షరీఫుద్దీన్, ఆసిఫ్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో బెల్ట్ షాపుల మోత గొడవలు, ప్రమాదాలు!

(మొదటి పేజీ తరువాయి..)

పెరగడంతో మద్యం ప్రియులు గ్రామాల్లోకి మళ్లి అక్కడే బెల్ట్ షాపులపై ఆధారపడుతున్నారు. దీని వల్ల గ్రామీణ వాతావరణం అశాంతిగా మారుతోంది.కల్లు దుకాణాలలో నాణ్యమైన కల్లే విక్రయిస్తున్నారా? కల్తీ కల్లు అమ్ముతున్నారా? అన్న విషయాలపై అధికారుల క్షేత్రస్థాయి తనిఖీలు లేకపోవడమే సమస్యలకు మూలకారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు. కల్తీ మద్యం వల్ల ఆరోగ్య సమస్యలతో పాటు అనవసర ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయి.గ్రామాల్లో బెల్ట్ షాపులను తక్షణమే మూసివేయాలని, కల్తీ లేని కల్లే విక్రయించేలా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు ముందుకు వచ్చి బెల్ట్ షాపులను నిలిపివేస్తేనే గ్రామాల్లో శాంతి భద్రతలు నెలకొంటాయని స్థానికుల అభిప్రాయం. అధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామాల నుంచి స్వరం వినిపిస్తోంది.

## కరెంట్ షాక్ తో రైతు మృతి

**మునిపల్లి మేజర్ న్యూస్:**

పందుల బెడద నుంచి పంటను కాపాడేందుకు కరెంట్ వైర్లు తగిలి ఓ రైతు మృతి చెందిన సంఘటన సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం ఖమ్మంపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి మునిపల్లి ఎస్ఐ రాజేష్ నాయక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన అంకల మల్లేశం (43) అనే రైతు తన వ్యవసాయ పొలంలో వేసిన పంటలను అడవి పందుల బెడద నుంచి కాపాడుకునేందుకు కరెంట్ షాక్ పెట్టేందుకు తన పెద్ద కుమారుడు మహేష్ తో కలిసి సోమవారం వెళ్లాడు. అయితే కరెంట్ వైర్లు సరి చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ వైర్లకు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. అయితే తన వెంట ఉన్న పెద్ద కుమారునికి (మూగ) మాటలు రాకపోవడంతో కుటుంబ సభ్యులకు మొబైల్ ఫోన్ తో వీడియో చేసి చూపించాడు. దీంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సదాశివపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు మృతుని చిన్న కుమారుడు అనిల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్ నాయక్ తెలిపారు.

# బి ఆర్ ఎస్ పార్టీ బాకీ కార్డులు విస్తృతంగా ప్రతి ఇంటికి చేరవేయాలి

## టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల అబ్జర్వర్ , మాజీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట పట్టణంలో నిర్వహించిన బి ఆర్ ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం కి ముఖ్య అతిథిగా హాజరై కాంగ్రెస్ పార్టీ చేసినటువంటి 420 హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ప్రజలకు కనీస అవసరాలు కూడా తీర్చడం లేదని మహిళలకు నాలుగు నెలల పెన్షన్ డబ్బులు ఇవ్వకుండా మోసం చేశారని విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ చేయకుండా ఏదైతే ఐదు లక్షలు ఇస్తామని మాట ఇచ్చారు అది కూడా మర్చిపోయారని , వికలాంగులకు 6000 పెన్షన్ ఇస్తానని ఇప్పటివరకు ఇవ్వలేదని అన్నారు . ఉచిత బస్సు వల్ల మహిళలు చాలా ఇబ్బందులు గురి అవుతున్నారని ఆటో కార్మికులకు ఉపాధి లేకుండా పోయిందని , రానున్న రోజుల్లో బి ఆర్ ఎస్ ప్రజల మద్దతుతో ఎన్నికల్లో ఘన విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అన్నారు కార్యకర్తలకు పార్టీ అందించిన బాకీ కార్డుని ప్రతి ఇంటికి చేరవేయాలని ఓటు అడగడానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులకు సమాధానం చెప్పమని అడగటం వాళ్ళ బాధ్యత అని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఇచ్చిన మాట ప్రకారం ఒక తులం బంగారం ప్రతి ఆడబిడ్డకు అందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు చిల మల్లన్న , పట్టణ ప్రధాన కార్యదర్శి పిలిగుండ్ల వీరేశం , మాజీ మున్సిపల్ చైర్మన్ శివరాజ్ పాటిల్ , వైస్ చైర్మన్ చింతా గోపాల్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోడూరి రమేష్, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు సుధీర్ రెడ్డి గారు, మండల పార్టీ అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు కోడూరు అంజయ్య గారు , చిక్కుల మల్లేశం , గారు రామ్ శెట్టి గారు , అక్బర్ హుస్సేన్ గారు , మున్సిపల్ మాజీ కౌన్సిల్ సభ్యులు సాతాని శ్రీశైలం, ఇంద్రమోహన్ గౌడ్, చౌదరి ప్రకాష్, విద్యాసాగర్ రెడ్డి, మహమ్మద్ నసీరుద్దీన్, సమీ, శ్రీనివాస్ నాయక్, ఇంద్ర మోహన్ గౌడ్, కళిం పటేల్, సత్యనారాయణ గౌడ్, పెద్ద గౌడ్, యువత అధ్యక్షులు నాని, ఎస్సీ సెల్ అధ్యక్షులు డప్పు నర్సింలు, మైనారిటీ అధ్యక్షులు కామీలెన్సర్, విద్యార్థి విభాగం అధ్యక్షులు రోషన్ పటేల్ ,అనుబంధ సంస్థ అధ్యక్షులు బి ఆర్ ఎస్ కౌన్సిలర్ టికెట్ ఆశిస్తున్న ఆశావాహులు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటానని ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్నికల ఇంచార్జ్ మఠం బిక్షపతి తెలిపారు

# సహారా హాస్పిటల్ లో అరుదైన శస్త్ర చికిత్స విజయవంతం



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సహారా ఇన్క్లూసివ్ హాస్పిటల్, సంగారెడ్డిలో 9 అంగుళాల పరిమాణం, 2.5 కిలోల బరువున్న అసాధారణ యుటెరైన్ ఫైబ్రాయిడ్‌ను విజయవంతంగా తొలగించారు. సంగారెడ్డి బైపాస్ రోడ్‌కు చెందిన 35 సంవత్సరాల వయస్సు గల శ్రీమతి వి. సరిత గత కొద్ది నెలలుగా తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. వైద్య పరీక్షలు మరియు స్కానింగ్ అనంతరం, రోగికిఅబ్నార్మల్ యుటెరైన్ బ్లీడింగ్ (రుతుస్రావ సమస్య) తో కూడిన యుటెరైన్ ఫైబ్రాయిడ్ & అడెనోమియోసిస్ , అలాగే యుటెరస్ భారీగా పెరగడంగా నిర్ధారణ చేయబడింది. శస్త్రచికిత్స సమయంలో సుమారు 9 అంగుళాల వ్యాసార్థం కలిగి, 2.5 కిలోల బరువున్న అసాధారణంగా పెద్ద యుటెరైన్ ఫైబ్రాయిడ్ గుర్తించబడింది. సహారా ఇన్క్లూసివ్ హాస్పిటల్, సంగారెడ్డిలో గైనకాలజిస్ట్ & అబ్స్టెట్రిషియన్ డా. సుచరిత సీనియర్ అనస్థీషియాలజిస్ట్ డా. దిల్షాద్, యూరాలజిస్ట్ డా. ఆనంద్ మరియు వారి వైద్య బృందం సంయుక్తంగా సుమారు 3 గంటల పాటు సాగిన క్లిష్టమైన శస్త్రచికిత్సను అత్యంత నైపుణ్యంతో నిర్వహించారు. ఈ శస్త్రచికిత్సలో బైలేటరల్ యూరెటెరిక్ స్టెంటింగ్‌తో కూడిన టోటల్ అబ్డోమినల్ హిస్టరెక్టమీ (గర్భసంచి)ను సాధారణ మత్తు (General Anesthesia)లో విజయవంతంగా పూర్తి చేశారు. శస్త్రచికిత్స అనంతరం రోగి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని వైద్యులు తెలిపారు. తక్కువ ఖర్చుతో, నాణ్యమైన వైద్య సేవలతో ఉత్తమ ఫలితాలు అందించినందుకు రోగి కుటుంబ సభ్యులు సహారా ఇన్క్లూసివ్ హాస్పిటల్ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలుపుతూ తమ అపార ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సంఘటన మహిళల ఆరోగ్య సమస్యల్లో సమయానుకూల నిర్ధారణ, నిపుణుల వైద్య చికిత్స ఎంత కీలకమోమరోసారి రుజువు చేస్తోంది.

## యువకునికి సీఐ అభినందన



**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

హెల్మెట్ ధరించి డ్రైవింగ్ చేస్తున్న ఓ యువకున్ని షభాష్ తమ్ముడు మీలా గా ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరిస్తే ప్రమాదాలను అరికట్టవచ్చని జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హన్మంత్ అభినందించి మెచ్చుకున్నారు. ఇందులో భాగంగా మండలంలోని హుస్సెల్లి - గంగ్వార్ చౌరస్తాల వద్ద హద్నూర్ ఎస్ఐ సుజిత్ ఆధ్వర్యంలో సోమవారం ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం తాగి వాహనాలు నడపవద్దని హెల్మెట్ ధరించిన వాహనదారులకు సీఐ హన్మంత్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రహదారి నిబంధనలు, ట్రాఫిక్ రూల్స్ పాటించకుంటే జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. జరిమాన తప్పించుకోవడానికో, పోలీసుల కోసమో కాదు, మీ కోసం, మీ భద్రత కోసం హెల్మెట్ ధరించండి. పోలీసు వారితో సహకరించండి వాహనదారులకు సూచించారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్క వాహనదారుడు గుర్తించి తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని కోరారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన గడ్డపోతారం మాజీ సర్పంచ్ నిరుడి ప్రభావతి శ్రీనివాస్



### హరీష్ రావు సమక్షంలో చేరిక

**జిన్నారం మేజర్ న్యూస్:**

గడ్డపోతారం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పార్టీలలో చేరికలు వేగవంతమయ్యాయి. గడ్డపోతారం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో స్థానిక మాజీ సర్పంచ్ నీరుడి ప్రభావతి శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు సోమవారం హరీష్ రావు నివాసంలో జరిగిన కార్యక్రమంలో ప్రభావతి శ్రీనివాస్ లకు గులాబీ కండువాలు కప్పి హరీష్ రావు సాదరంగా ఆహ్వానించారు. మున్సిపల్ ఎన్నికల్లో గడ్డపోతారం మున్సిపల్ పీఠంపై గులాబీ జెండా రెపరెపలాడించాలని మాజీ మంత్రి హరీష్ రావు నాయకులకు ,కార్యకర్తలకు పిలుపునిచ్చారు. టిఆర్ఎస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని పార్టీలో చేరడం జరిగిందని మాజీ సర్పంచ్ ప్రభావతి శ్రీనివాస్ స్పష్టం చేశారు. పార్టీలో చేరడంపై సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ యువజన నాయకులు పులిగిల్ల శ్రీనివాస్, వేణుగోపాల్, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ



**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం మున్సిపల్ కేంద్రంలోనీ మండల పరిషత్తు కార్యాలయంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు మున్సిపల్ కమిషనర్ సిహెచ్. తిరుపతి చేతుల మీదుగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలోని ఐకెపి స్వయం సహాయక బృందాల మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అధికార యంత్రాంగం ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... అర్హులైన ప్రతి మహిళకు చీరలు పంపిణీ చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది మాణిక్యం, కార్యదర్శులు సిబ్బంది, స్వయం సహాయక బృందాల మహిళలు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి దర్పణం మీడియా

### సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

### సర్పంచ్ పడమటి అనంత్ రెడ్డి

**కొండాపూర్ మేజర్ న్యూస్**



నిత్యం ప్రజల కోసం ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు చేసే పనులను ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల ముందుకు తీసుకెళ్లి, అభివృద్ధి-సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా వారధిగా పనిచేస్తున్నది మీడియా అని సీనియర్ నాయకులు, ప్రజాసేవకుడు, సామాజిక సేవకుడు గుంతపల్లి గ్రామ సర్పంచ్ పడమటి అనంత్ రెడ్డి అన్నారు. ఉదయించే సూర్యునిలా ప్రతిరోజూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న సూర్య దినపత్రిక తన వార్షిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజా సమస్యలపై ధైర్యంగా స్వరం వినిపిస్తూ, ప్రజల పక్షాన నిలిచే సూర్య దినపత్రిక పాత్ర అభినందనీయమని ఆయన కొనియాడారు.

# ఈనెల 30నుంచి న్యాల్కల్ జాతరోత్సవాలు



**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**
మండల కేంద్రమైన న్యాల్కల్ గ్రామ శివారులో గల హజ్రత్ పీర్‌గైబ్ సాహెబ్ ఖిల్లా 359వ ఉర్సు షరీఫ్ జాతరోత్సవాలు ఈనెల 30వ తేదీ నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు జరుగనున్నట్లు దర్గా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఎండి యునిస్ ఖాన్ (కాంట్రాక్టర్) , ఉపాధ్యక్షుడు గొల్ల నర్సింలు, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ వహాబ్, కోశాధికారి సయ్యద్ హైమద్, దర్గా సాహెబ్ మక్సూద్ అలిష ఖదీం ముత్యల్లి, మాజీ అధ్యక్షుడు ఇసాబ్ పటేల్, కమిటీ సభ్యులు రాంచందర్ రావు, మక్సూద్ అలీ, మఠం శివ, ఖలీల్ హైమద్, పెద్దగొల్ల జగన్నాథ్, రాచప్ప పటేల్, జమీల్ హైమద్ తదితరులు తెలిపారు. ఈ సందర్భంగా 30న (శుక్రవారం) రాత్రి 8గంటలకు మాలి పటేల్ స్వర్గీయ ఉస్మాన్ పటేల్ ఇంటి నుంచి గంధం ఊరేగింపు, 31న (శనివారం) కూరగాయల సంత, న్యాల్కల్, ఝురాసంగం, రాయికోడ్, మండలాల గ్రామాల నుంచి గంధం ఊరేగింపు, 01న (ఆదివారం ) తెలంగాణ రాష్ట్రం కాకుండా మహారాష్ట్రం నుంచి మేలైన పశువులు, మేకల సంత రెండు రోజుల పాటు జరుగును, మేలైన పశువులకు హోతి గిరిజాబాయి - అడివప్ప , హెచ్ సురేష్ జ్ఞాపకార్థంగా డాక్టర్ హోతి బస్వరాజ్ పశువులకు, పోశకులకు ప్రోత్సాహకాలు అందజేస్తారు. అదే రోజు రాత్రి హద్నూర్ గ్రామం నుంచి గంధం ఊరేగింపు, ఖవ్వాలి నిర్వహిస్తారు. 02న (సోమవారం) న్యాల్కల్ గ్రామం నుంచి ఖురేషి వారి గంధం, బ్రహ్మదండా ఖవ్వాలి దర్గా వద్ద నిర్వహించనున్నారు. అలాగే మండలంలోని గుంజెట్టి, అత్నూర్, డప్పూర్, చినిగేపల్లి, రేజింతల్, మెటల్ కుంట, ముంగి, రాంతీర్థ్, ఎల్గోయి గ్రామాల నుంచి గంధం తీసుకవస్తారు. 03 (మంగళవార) ఉదయం 9 గంటల నుంచి అంతర్ రాష్ట్ర కుస్తీ పోటీటీలు తదితర కార్యక్రమాలు జరుగుతాయని దర్గా నిర్వాహకులు తెలిపారు. జాతర సందర్భంగా న్యాల్కల్ గ్రామ సర్పంచ్ జ్యోతి ప్రవీణ్ తన వంతుగా రూ.25వేలు, దెశెట్టి పాటిల్ రూ.20,051, తిరుపతిరెడ్డి 5తులాల వెండి, పీఏసీఎస్ చైర్మన్ సిద్దిలింగయ్య స్వామి 5తులాలు వెండి, పడకంటి వెంకట్ 5తులాల వెండి, అబ్దుల్ ఖాదర్ ఖురేషి 5తులాల వెండి, దివంగత గొల్ల నిశిత జ్ఞాపకార్థం- గొల్ల దత్తు 5తులాల వెండి, షీల్డ్, ముంగి గ్రామ సర్పంచ్ అరుణ శ్రీనివాస్ రెడ్డి 5తులాల వెండి తమ వంతుగా విరాళాలు అందిస్తున్నారు. ఇందులో భాగంగా కర్ణాట, ఆంధ్రా, మహారాష్ట్రాలకు చెందిన మల్లయోధులు పోటీల్లో పాల్గొననున్నారు. అదే విధంగా 4న ( బుధవారం) న్యాల్కల్ దర్గా వద్ద కూరగాయల సంత జరుగును, 5న (గురువారం) రాత్రి 8గంటలకు ఖవ్వాలి, భజన, 6న (శుక్రవారం) ఉదయం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయనున్నట్లు తెలిపారు.



## తండ్రి చూపిన అభిమానం గుర్తు చేసుకొని...

# కొడుకుకు టికెట్ ఇచ్చిన జగ్గారెడ్డి



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**
కౌన్సిలర్ టికెట్ ఇవ్వాలని అడ్డూ అనే యువకుడిని తీసుకొని గల్లీ ప్రజలతో కలిసి జగ్గారెడ్డి వద్దకు వచ్చిన పెద్ద మనిషి క్రిష్ణ అడ్డూ తండ్రి ఫోటో అందరికీ చూపిస్తూ 2003లో జరిగిన ఘటనను గుర్తు చేసుకున్న జగ్గారెడ్డిలి డ్రైవరుగా పనిచేస్తున్న హషం అలీ రోడ్డు పక్కన నిల్చున్న తనను చూసి తాను నడుపుతున్న కారు ఆపితన దగ్గరకు వచ్చాడని గుర్తు చేసుకున్న జగ్గారెడ్డిలి మీరు ఏ పార్టీ నుంచైనా నిలబడండి.. మేమంతా కలిసి గెలిపిస్తామని అడ్డూ తండ్రి హషం అలీ చెప్పారని అందరికీ వివరించిన జగ్గారెడ్డి తప్పకుండా మీరు ఎమ్మెల్యే అవుతారని విశ్వాసం ప్రకటించిన అడ్డూ తండ్రి హషం అలీ ఈ విషయాలన్నీ వివరించి అప్పటికప్పుడే గల్లీ ప్రజల సమక్షంలో అడ్డూకు టికెట్ ఇస్తున్నట్లు ప్రకటించిన జగ్గారెడ్డి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఆదివారం జగ్గారెడ్డి సమక్షంలో ఒక ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. తాను నమ్మిన, తనను నమ్మినవారి విషయంలో జగ్గారెడ్డి ఎంతటి ప్రేమను చూపుతారనేందుకు ఈ ఘటన నిదర్శనంగా నిలుస్తోంది. తన మనసులో ముద్రించుకుపోయిన అపురూపమైన జ్ఞాపకాలు, ఆయన నిర్ణయాలను ఎంతగా ప్రభావితం చేస్తాయో చెప్పే సన్నివేశమిది. ఆ కథేంటో మీరూ చదవండి.

**కౌన్సిలరు టికెట్ ఇవ్వాలంటూ...క్రిష్ణతో కలిసి వచ్చి అడ్డూ!**

మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్లు ప్రకటించడంతో ఆశావహులంతా టికెట్ల కోసం ఆయా పార్టీల ముఖ్య నేతలను కలుస్తున్నారు. ఈ క్రమంలోనే 34వ వార్డు నుంచి పోటీకి ఆసక్తిగా ఉన్న ఎండీ అమీద్ అలియాస్ అడ్డూ తమ గల్లీకి చెందిన పెద్దమనిషి క్రిష్ణతో పాటు స్థానికులను తీసుకొని సంగారెడ్డిలోని ఐబీలో ఉన్న జగ్గారెడ్డికి వద్దకు వచ్చారు. అడ్డూ చాలా కాలంగా పార్టీకి సేవలందిస్తున్నారని, ఆయనకు టికెట్ ఇవ్వాలంటూ ఈ సందర్భంగా క్రిష్ణ వివరించారు. ఆ మాటలను విన్న జగ్గారెడ్డి వెంటనే ఒకసారి మీ నాన్న ఫొటో చూయించు అంటూ అడ్డూను అడిగారు.

**ఫొటో చూసి..**

పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని!అడ్డూ ఫొటో చూయించగానే జగ్గారెడ్డి ఒక్కసారిగా పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. "అడ్డూ తండ్రి హషం అలీ డీసీసీబీ బ్యాంకు మేనేజరు వద్ద డ్రైవరుగా పనిచేసేవారు. ఒక రోజు నుంచి హైదరాబాద్ లో రోడ్డు మీద నిల్చునున్నాను. ఆసమయంలో నేను చాలా కష్టాల్లో ఉన్నాను. బ్యాంకు మేనేజరు కారులో ఉండగానే... హషం అలీ ఆ కారును రోడ్డు పక్కన ఆపారు. నా వద్దకు పరుగెత్తూ వచ్చారు. అన్నా.. మిమ్ముల్ని ఇక్కడ కలవడం చాలా సంతోషంగా ఉందంటూ సంతోషం వ్యక్తం చేశారు. అలా నాతో చాలా సమయం మాట్లాడుతూనే ఉన్నారం"టూ ఆనాటి ఘటనను అందరికీ గుర్తు చేశారు.

**మీరు పోటీ చేయండి..**

కచ్చితంగా ఎమ్మెల్యేగా గెలిపించుకుంటాం!"అలా చాలా సమయం నాతో హషం అలీ మాట్లాడారు. అన్నా.. మీరు ఏ పార్టీ నుంచైనా సరే ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకోండి. మేమంతా మీకు మద్దతుగా ప్రచారం చేస్తాం. కచ్చితంగా మిమ్ముల్ని గెలిపించుకుంటాం. 2004 ఎన్నికల్లో మీరు ఎమ్మెల్యే అయి తీరుతారా"ని తన పట్ల ఎంతో విశ్వాసం ఉంచి హషం అలీ చెప్పారని జగ్గారెడ్డి వివరించారు. ఈ విషయాలన్ని చెప్పిన వెంటనే అడ్డూను 34వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున కౌన్సిలర్ అభ్యర్థిగా ప్రకటించారు. దీంతో అడ్డూ తరఫున వచ్చిన పెద్దమనిషి క్రిష్ణతో పాటు గల్లీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఆనాటి ఘటనను ఇంకా యాది పెట్టుకుంటారని సంతోషించారు. ఇలా జగ్గారెడ్డిపై అభిమానం కురిపించిన హషం అలీ కుమారుడికి ఈసారి ఎన్నికల్లో కౌన్సిలరుగా పోటీ చేసే అవకాశం దక్కింది.

## చికిత్స పొందుతున్న బాదితునికి పరామర్శ



**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**
రోడ్డు ప్రమాదానికి గురైై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు కాశినాథ్ ను మాజీ ఎస్సి కార్పొరేషన్ చేర్మెన్ వై.నరోత్తం పరామార్శించారు. సోమవారం మొగుడంపల్లి మండలం మాడ్గి గ్రామానికి చెందిన కాశినాథ్ కుమారుడు రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై.నరోత్తం ఆసుపత్రికి వెల్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసు కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో యస్. గోపాల్, చెంగల్ జైపాల్, బి.విఠల్, నిఖిల్ తదితరులు ఉన్నారు.

## పాఠ్యాంశాల బోధన విషయ సూచిక ప్రకారం పూర్తి చేయాలి




**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**
సోమవారం రోజున సదాశివపేట మండలంలోని ఏటిగడ్డ సంఘం లో గల ప్రాథమికోన్నత,ప్రాథమిక పాఠశాలలు మరియు మాలపహాడ్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. పాఠశాలలో వివిధ అంశాలను పరిశీలించడం జరిగిందని, మండలంలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ మరియు ప్రైవేట్ పాఠశాలల హెచ్.ఎం లు మరియు టీచర్స్ కు తెలియజేయునది,విద్యార్థులకు బోధన పాఠ్యాంశాల విషయ సూచిక ప్రకారం క్రమబద్ధంగా, సమర్థవంతంగా జరగాలని, ప్రతి టీచర్ పాఠ్యపుస్తకంలోని విషయ సూచికను అనుసరించి, రోజువారీ పాఠ్య ప్రణాళిక సిద్ధం చేసుకొని, బోధన చేయవలసిందిగా,తరగతి స్థాయికి అనుగుణంగా పాఠ్యాంశాలను స్పష్టంగా, సులభంగా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలని,అలాగే విద్యార్థుల అభ్యాస స్థాయిని పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట పునశ్చరణ మరియు అదనపు వివరణ ఇవ్వాలని,పాఠ్యాంశాల పూర్తి, విద్యార్థుల హాజరు, అభ్యాస ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, మండలంలోని అన్ని పాఠశాలలు కచ్చితంగా అమలు చేయవలసిందిగా కోరడమైనదని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాలల హెచ్.ఎంలు వెంకటేశం, గౌతమి, మహేష్, టీచర్స్, సిఆర్పి రాజేశ్వర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్. శంకర్ తెలిపారు.

## ఏఎంసీ చైర్మన్ జన్మదిన వేడుకలు..

**బెజ్జంకి,మేజర్ న్యూస్:**
మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు టపాసులు కాల్చి కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ జన్మదిన వేడుకలకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై పులి కృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండలాధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు,గూడెం సర్పంచ్ గూడెల్లి శ్రీకాంత్,పులి రమేష్,బైర సంతోష్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# మహిళలు అనుకుంటే సాధించలేనిది అంటూ ఉండదు

### సంగారెడ్డి మున్సిపాలిటీ లో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

### సంగారెడ్డి మున్సిపాలిటీ లోని 560 మహిళా సంఘాలకు రూ. 1 కోటి 96 లక్షల వడ్డీ రాయితీ చెక్కులు అందజేత




**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. సోమవారం సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాల కు సంబంధించిన రాయితీ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సంగారెడ్డి మున్సిపాలిటీ లోని 560 మహిళా సంఘాలకు 1 కోటి 96 లక్షల 40 వేల రూపాయల విలువైన చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండడం గొప్ప విషయమని, ఆర్థికంగా తమను తాము నిలదొక్కుకునేలా పొదుపు సంఘాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. అయితే ఆరూరు, చేర్యాల, మునిదేవునిపల్లి ప్రాంతాల్లో కొత్తగా పరిశ్రమలు స్థాపించబోతున్నట్లు ఆమె తెలిపారు. దీని ద్వారా అనేకమందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయి అన్నారు. ఇదే ప్రేరణతో మహిళ పొదుపు సంఘాల సభ్యులు ఒక గ్రూపుగా కలిసి చిన్నచిన్న ఇండస్ట్రీలను పెట్టుకొని ఇతరులకు స్వయంగా వారే ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ఎదగాలని సూచించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా మహిళలదే పైచేయిగా ఉండబోతుందని ఆమె జోష్యం చెప్పారు. ప్రతి ఒక్కరూ వడ్డీ లేని రుణాలను తీసుకొని వాటి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డిలో పొదుపు సంఘం ద్వారా రుణం తీసుకుని పట్టణానికి చెందిన భారతి అనే మహిళ డ్రై క్లీనింగ్ షాపును ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదిగి రాష్ట్రంలోనే ఆమె ఆదర్శంగా నిలిచినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘుగౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జార్జ్, నాయకులు కూన సంతోష్, షఫీ, బ్యాంకు అధికారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సరైన న్యాయం చేసాకనే ప్రభుత్వం భూములు తీసుకోవాలని సర్పంచ్ రేఖా వెంకట్ రెడ్డి డిమాండ్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



కంది మండలం చెర్యాల్ గ్రామ శివారులోని సర్వేనెంబర్ 741 లోని సాగులో ఉన్న అసైన్డ్ భూములను పేద రైతుల నుండి లాక్కోవద్దని భూములపై ఆధారపడి జీవిస్తున్న పేద రైతులకు న్యాయం చేయాలని కోరుతూ గ్రామ సర్పంచ్ చేవెళ్ల రేఖవెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో వంద మంది రైతులు గ్రామస్తులు కలెక్టరేట్ లో వినతిపత్రం సమర్పించారు.. అనంతరం వారు మాట్లాడుతూ 120 ఎకరాల భూమిని గత 60 సంవత్సరాలుగా తమ తాతల నుండి పేద రైతులు సాగు చేసుకుంటున్నారని వారు అసైన్డ్ పట్టాలు కలిగి ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం పరిశ్రమ కొరకు భూమిని సేకరిస్తే భూమికి కనీసం ఎకరానికి రెండున్నర కోట్ల రూపాయలు చెల్లించి ఇంటికోక ఉద్యోగంతో పాటు 250గజాల స్థలాన్ని కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ పరిశీలించి పేద రైతులకు న్యాయం చేయాలని కోరారు...కార్యక్రమంలో సర్పంచ్ చేవెళ్ల రేఖ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రవణ్ కుమార్, ముక్కగల్ల విష్ణు, ఎం.ప్రభు బి.బిక్షపతి, మాజీ ఉప సర్పంచ్ లు భూషణం, భూమయ్య, జగదయ్య తో ఇతర రైతులు పాల్గొన్నారు...

# సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తీవ్ర వ్యాఖ్యలు

### కాంగ్రెస్ బాకీ కార్డు ఆవిష్కరించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



గడిచిన బీఆర్ఎస్ పాలన కాలంలో సంగారెడ్డి పట్టణంలో జరిగిన అభివృద్ధి మీ ముందే ఉందని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. అభివృద్ధి అనేది ఒక రోజు జరిగేది కాదని, అది నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి వార్డులో సగటున రూ.కోట్ల వరకు అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా కేసీఆర్ నాయకత్వంలో పేదల సంక్షేమం కోసం ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నామని గుర్తు చేశారు.అసాధ్యమైన హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తూ కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిందని విమర్శించారు. “ఎన్ని అబద్ధాలు చెప్పినా ప్రజలు నమ్ముతారు” అని రేవంత్ రెడ్డి బహిరంగంగానే చెప్పిన విషయం ప్రజలకు గుర్తుండాలన్నారు. అబద్ధాలకు అంబాసిడర్‌గా రేవంత్ రెడ్డి మారారని తీవ్రంగా మండిపడ్డారు.రేవంత్ రెడ్డి పాలనపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, అబద్ధపు హామీలతోనే ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ వెళ్తోందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి నోటి దుర్భాష భరించలేనిదిగా మారిందని, నోటికి మొక్కాలి అన్న స్థాయికి వెళ్లిందన్నారు.ప్రతి ఇంటికి, ప్రతి గడపకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ ‘కాంగ్రెస్ బాకీ కార్డులు’ పంపిణీ చేస్తామని ప్రకటించారు. ఈ ఎన్నికల్లో 38 వార్డుల బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.అసెంబ్లీ ఎన్నికల్లో తనను గెలిపించిన ప్రజలకు శిరసువంచి నమస్కారం తెలిపారు.201213లో ఇచ్చిన ప్లాట్ల విషయాన్ని వక్రీకరిస్తూ, ఇప్పుడు ప్లాట్లు ఇప్పిస్తామంటూ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. కల్లబొల్లి మాటలతో పట్టాలు ఇస్తామనడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు.26 నెలల్లో అభివృద్ధి లేకుండా కేసీఆర్, కేటీఆర్, హరీష్‌లపై విమర్శలే రేవంత్ మాటల వల్ల పిల్లలు చెడిపోతారని టీవీ చూడనివ్వని తల్లిదండ్రులు గతంలో పట్టాలు ఇచ్చి అధికారంలో ఉండికూడా జగ్గారెడ్డి అప్పుడే పొజిషన్ చూపించలేదు ఇప్పుడు ఎన్నికల కోసం స్థలాలు ఇస్తామంటూ మోసం, రెండు సంవత్సరాలుగా గుర్తుకు రాని స్థలాలు ఇప్పుడు ఎలా గుర్తొచ్చాయి? ఆవేశంలో, అధికారం లేక జగ్గారెడ్డి మొదటి వర్గాల పట్ల కాంగ్రెస్ చిన్నచూపు చూస్తోందని ఆరోపించారు. మంచి ఏదో చెడు ఏదో ప్రజలకు బాగా తెలుసని, ప్రజల పక్షాన బీఆర్ఎస్ ఎప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

# నేషనల్ హైవే పక్కన పార్కింగ్ లేని ఫంక్షన్ హాల్స్

### అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం




**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల మల్కాపూర్ శివారు పరిధిలో నేషనల్ హైవే పక్కన ఐదు ఫంక్షన్ హాల్స్ నిర్మాణాలు చేపట్టగా, వాటిలో మూడు ఫంక్షన్ హాల్స్‌కు అవసరమైన పార్కింగ్ స్థలాలు లేకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. నిబంధనల ప్రకారం ఫంక్షన్ హాల్ నిర్మాణానికి తప్పనిసరిగా పార్కింగ్ స్థలం కేటాయించాల్సి ఉండగా, అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో వివాహాలు, ఇతర శుభకార్యాల సమయంలో వాహనాలు నేషనల్ హైవేపై నిలిపివేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో తరచూ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడి, రహదారిపై ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉందని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అనుమతుల ప్రకారం ఒక్క ఫంక్షన్ హాల్ కూడా పూర్తిగా నిబంధనలు పాటించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఫంక్షన్ హాల్స్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## బాల సదన్, భరోసా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య

**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి**



జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సూచనలతో సోమవారం సంగారెడ్డిలోని బాలసదన్, భరోసా కేంద్రాలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పిల్లలకు అన్ని చట్టాలపై అవగాహన కల్పించడం అత్యంత అవసరమని తెలిపారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, వారి బాగోగులు, భద్రత, సంరక్షణపై నిరంతరం దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, క్రమశిక్షణ పాటించాలని సూచించారు. విద్యార్థులు మంచి చదువులు చదివి, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె ఆకాంక్షించారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు న్యాయ సంబంధిత సమస్యలు ఎదుర్కొన్న సందర్భంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందించబడుతుందని తెలిపారు. అవసరమైతే సంగారెడ్డిలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆమె సూచించారు.

# మెరుగైన పాలనా అందించండి..

**-ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**
**-నూతన పాలకవర్గానికి అభినందనలు..**



**బెజ్జంకి,మేజర్ న్యూస్:**

కొత్త సర్పంచులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించి.ప్రజలకు మెరుగైన పాలన అందిస్తూనే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కొత్త పాలకవర్గంపై ఉందని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నూతన సర్పంచులకు ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై కార్యాలయ సిబ్బందితో కలిసి నూతన సర్పంచులను అభినందించి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు సభ్యులు బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.అనంతరం మండలంలోని 41 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైనా సుమారు రూ.10.49 లక్షల చెక్కులను, కల్యాణ లక్ష్మి పథకం కింద మంజూరైన 29 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.లక్ష 116 ల చెక్కులను ఎమ్మెల్యే కవ్వంపల్లి అధికారులు,స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో అధికారులు,నాయకులు పాల్గొ న్నారు.

# చేర్యాల నడి బొడ్డున ప్రమాదకర గుంత

**ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోని అధికారులు**
**ప్రమాద నివారణకు ఎర్ర జెండా సూచిక పెట్టిన నాయకులు**




**చేర్యాల :**

చేర్యాల నడి బొడ్డున నిత్యం వాహనదారులు, పాదచారులు తిరిగే కూరగాయల మార్కెట్ వద్ద జాతీయ రహదారిపై గుంత పడటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ గుంతలో కారు టైరు పడటం, ఇంతకు ముందు పాదచారులు పడిన సంఘటనలు ఉన్నా ఆర్ అండ్ బి అధికారులు, మున్సిపల్ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రజలు ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే వారు లేక ఆ దారు వెంట వెళ్లాలంటే వాహనదారులు భయపడవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. రాత్రి సమయంలో దగ్గరికి వెళ్లే వరకు గుంత కనిపించకపోవడంతో ఇప్పటికే చాలా ఘటనలు జరిగి గాయపడిన సంఘటనలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు కనులు తెరిచి గుంతను పూడ్చవలసిందిగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, సీపీఐ జిల్లా నాయకులు ఈరి భూమయ్య లు సోమవారం గుంతపై ప్రమాద నివారణకు సీపీఐ ఎర్ర జెండా పెట్టి సూచికగా పెట్టారు. ఇతరులకు ఏమైనా గాయాలైన, ప్రమాదవశాత్తు ఇబ్బందులు పడిన దానికి పూర్తి బాధ్యత ఆర్ అండ్ బి, మున్సిపల్ అధికారులు వహించవలసి ఉంటుందని ప్రజలు హెచ్చరించారు.

# గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి.....

**మద్దూర్/మేజర్ న్యూస్...**



గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని గ్రామ సర్పంచ్ బర్మ రాజ మల్లయ్య అన్నారు. సోమవారం మండలంలోని బైరాన్ పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములై గ్రామాభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఈ సమావేశంలో త్రాగునీరు, విద్యుత్ దీపాలు, పారిశుధ్యం, ఇందిరమ్మ ఇండ్లు, నర్సరీ ఏర్పాటు తోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మిషాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తా వద్ద ఉన్న పీఎస్ఆర్ గార్డెన్‌లో మంగళవారం (జనవరి 20, 2026) ఉదయం 10:30 గంటలకు కల్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మొత్తం 28 చెక్కులను లబ్ధిదారులకు అందజేయనున్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్, రాష్ట్ర టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు. లబ్ధిదారులందరు పాల్గొని చెక్కులు తీసుకెళ్లాలని కోరారు

# శ్రీ రేణుక మాత అమ్మవారిని దర్శించుకున్న... శ్రీ శ్రీ శ్రీ కేదార నంద రాములు మహారాజ్ స్వామీజీ..

**దుబ్బాక మేజర్ న్యూస్...**



దుబ్బాక మండలం పెద్ద గుండవెల్లి శ్రీ రేణుకా మాత అమ్మవారిని దర్శించుకున్న రాములు మహారాజ్. గత 75 సంవత్సరాలుగా చరిత్ర ఉన్న అమ్మవారు కొంగు బంగారమై ఈ ప్రాంత ప్రజలకు దర్శనమిస్తున్నారని మహిమలు కలిగిన అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా భావిస్తున్నాను అని రాములు మహారాజ్ సంతోషం వ్యక్తం చేశారు. శ్రీ రేణుక మాత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం చేసి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్న శ్రీ శ్రీ శ్రీ కేదార నంద రాములు స్వామి కి ఆలయ కమిటీ చైర్మన్ ఏల్పుల మహేష్ క్యాషియర్ కొండ్ర యాదగిరి స్వామివారి తో బిక్షపతి శ్రీనివాస్ గౌడ్ కైలాష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కూడవెల్లి రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన.. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి

**దుబ్బాక మేజర్ న్యూస్..**

నియోజక వర్గ పరిధిలోని అక్బర్‌పేటభూంపల్లి మండలంలోని ప్రసిద్ధ గాంచిన శ్రీ కూడవెల్లి రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని మల్కాజ్‌గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజల శ్రేయస్సు శాంతి సమృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



సూర్య
మంగళవారం 20 జనవరి 2026

# ప్రభుత్వ పాఠశాలలో ప్రి ప్రైమరీ స్కూల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామపంచాయతీ మల్పరేగడి తండాలో సోమవారం తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో ప్రీ ప్రైమరీ స్కూలు ఏర్పాటు లో భాగంగా సోమవారం ప్రీ ప్రైమరీ స్కూల్ ను ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో ప్రీ ప్రైమరీ స్కూల్ ని ఏర్పాటు చేస్తుంది ఇది 2025-26 విద్యా సంవత్సరం నుంచి 210 పాఠశాలలు మొదట ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నారుల విద్యను బలోపేతం చేసేందుకు ప్రభుత్వ పాఠశాలలో ప్రీ ప్రైమరీ (నర్సరీ,ఎల్కేజీ,యూకేజీ) తరగతులను ఏర్పాటు చేస్తోంది ప్రభుత్వ పాఠశాలల్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో పోషకాహారం ఆటలు పాటలతో చిన్నారులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఈ సౌకర్యం ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే సంజీవరెడ్డి ప్రారంభ సందర్భంగా మాట్లాడడం జరిగింది ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కట్టుబడి ఉన్నామని ఈ కార్యక్రమం గ్రామీణ చిన్నారుల భవిష్యత్తును మెరుగుపరుస్తుందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి తెలిపారు ఈ ప్రీ ప్రైమరీ ద్వారా స్థానిక చిన్నారులు ప్రైవేట్ స్కూళ్లకు ఆశ్రయం పోకుండా పుస్తనాన్ని విద్య పొందవచ్చని ఒక మంచి ఆలోచనతో ప్రభుత్వం ఆలోచన చేసి పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ ప్రీ ప్రైమరీ స్కూలు ఏర్పాటుకు మా ప్రభుత్వం కృషి చేసిందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట జిల్లా విద్యాధికారులు మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాహెర్ అలీ, మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి అల్లాపూర్ గ్రామ సర్పంచ్ లక్ష్మీబాయి, ఉప సర్పంచ్ రామ్ శెట్టి, మరియు అల్లాపూర్ గ్రామ ప్రజలు పెద్దలు యువకులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం



## ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలో సోమవారం ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చాలని ఉద్దేశంలో భాగంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన బహు పేదలందరికీ ఐదు లక్షల చొప్పున అందివ్వడం జరుగుతుందని దానిని అందరూ సద్వినియోగం చేసుకొని ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి సూచించారు ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు వాస్తవ రూపం దాలుస్తున్నాయన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నారాయణఖేడ్ నియోజకవర్గానికి డబుల్ బెడ్ రూములు ఇల్లు కూడా మంజూరు కానీ విషయాన్ని గుర్తు చేశారు ఇప్పుడు మన నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని కొన్ని నిర్మాణాలు పూర్తి చేసుకుని గృహప్రవేశం జరుగుతుండగా మరికొన్ని వివిధ నిర్మాణా దశల్లో ఉన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో సాధ్యమైందని అన్నారు నిరుపేదలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు ఐదు లక్షల రూపాయలు మాత్రమే కాకుండా తక్కువ ధరకే నాణ్యమైన ఇసుకను కూడా ప్రభుత్వం అందిస్తుందని అందరూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి విజ్ఞప్తి చేశారు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో కృషి చేస్తున్న ప్రభుత్వాధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులు హౌసింగ్ శాఖ అధికారులు అందరికీ ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు అనంతరం మున్సిపల్ పట్టణంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ కాలువలకు శంకుస్థాపన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక పట్టణ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రభుత్వాధికారులు మరియు హౌసింగ్ అధికారులు పట్టణ పెద్దలు ప్రజలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు





# కాంగ్రెస్ ఇచ్చిన హామీ బాకీ కార్డులను ఇంటింటికి పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీల యొక్క బాకీ కార్డులను నారాయణఖేడ్ పట్టణంలో ఇంటింటికి పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ప్రతి నెలకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పి రెండు సంవత్సరాలు 62,500 చెల్లించాలని. వృద్ధులకు బీడీ కార్మికులకు నెలకు 4000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలకు ఒక్కొక్కరికి 50,000 చెల్లించాలని. దివ్యాంగులకు నెలకు 6000 రూపాయలు రెండు సంవత్సరాలకు ఒక్కొక్కరికి 50,000 చెల్లించాలని.తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి నియోజకవర్గంలో ఆడపిల్లల పెళ్లిళ్లు జరగగా తులం బంగారం ఏమో గాని కళ్యాణ లక్ష్మి చెక్కులను వారికి పిల్లలు తరువాత చెక్కులు అందిస్తున్నారని పెళ్లిళ్లు జరిగిన ప్రతి ఒక్కరికి తులం బంగారం బాకీ ఉన్నారని తెలిపారు. విద్యార్థులకు స్కూటీలు ఇస్తామని ప్రతి ఒక్క విద్యార్థికి స్కూటీ ఇవ్వకుండా మోసం చేశారు అని తెలిపారు. ఫీజు రియంబర్మెంట్ బకాయి 8,000 వేల కోట్ల రూపాయలు భాగిపడ్డారు. రైతులకు రైతు భరోసా పథకం కింద రెండు సంవత్సరాలకు ఒక లక్ష 12 వేల రూపాయలు బాకీ పడ్డారు వాటిని వింతని చెల్లించాలి. ప్రతి పంటకు 500 రూపాయల బోనస్ ఇస్తామని రెండు సంవత్సరాలకు గాను 50000 రూపాయలు బాగి పడ్డారు. రైతు కూలీలకు సంవత్సరానికి 12,000 ఇస్తామని చెప్పి రెండు సంవత్సరాలకు 24 వేల రూపాయలు బాకీ పడ్డారు. నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు మరియు నిరుద్యోగ భృతి రెండు సంవత్సరాలకు 96,000 రూపాయలు బాకీ పడ్డారు.మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు ఓటు అడగడానికి వచ్చినప్పుడు వీటిని అన్నిటిని చెల్లించిన తర్వాతనే ఓటు అడగాలని ప్రజలు వారిని నిలదీయాలని తెలిపారు. మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో నారాయణఖేడ్ పట్టణంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్ మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్ మాజీ ఎంపీటీసీ ముజామిల్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు అభిషేక్ షెత్కార్, విఠల్, మాజీ కో ఆప్షన్ సభ్యులు అంబదాస్, గోపాల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు



# రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను అందించాలి.....

**మద్దూర్/మేజర్ న్యూస్....**



అంగన్వాడీ టీచర్ గా రిటైర్డ్ అయి ఏడాదిన్నర గడిచిన ఇప్పటివరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందలేదని రిటైర్డ్ అంగన్వాడీ టీచర్ బోయిని భాగ్యమ్మ అన్నారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మద్దూరు మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం మూడు లో సుదీర్ఘకాలం పాటు టీచర్ గా సేవలందించినట్లు తెలిపారు. 2024 జూన్ మాసంలో తాను రిటైర్డ్ కావడం జరిగిందన్నారు. తాను రిటైర్డ్ అయి ఏడాదిన్నర గడిచిన ఇప్పటివరకు తనకు రావాల్సిన బెనిఫిట్స్ తనకు అందలేదని అన్నారు. రాష్ట్ర మంత్రి సీతక్క రిటైర్డ్ అయిన అంగన్వాడీ టీచర్లకు రెండు లక్షలు ఇస్తాము అని చెప్పినప్పటికీ ఆమె హామీ ఇప్పటివరకు నెరవేరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తనకు రావాల్సిన బెనిఫిట్స్ తనకు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# దేశ సాంకేతిక, ఆర్థికాభివృద్ధికి ఊతమిస్తున్న డ్రోన్లు

## ఐదు రోజుల బూట్ క్యాంప్ ప్రారంభోత్సవంలో సీ-డాక్ హైదరాబాద్ నిపుణుడు ప్రణయ్



**పటాన్ చెరు మేజర్ న్యూస్...**

మన దేశ సాంకేతిక, ఆర్థికాభివృద్ధిలో డ్రోన్ల ప్రాముఖ్యత పెరుగుతోందని, రక్షణ రంగంతో పాటు వ్యవసాయం, బట్వాడా (డెలివరీ), ఆరోగ్య సంరక్షణ, సర్వేలలో కూడా అవి కీలక భూమిక పోషిస్తున్నాయని సీ-డాక్ హైదరాబాదు ప్రాజెక్టు లీడర్ ఎం. ప్రణయ్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'అటానమస్ ఎయిర్ క్రాఫ్ట్ సిస్టమ్స్ & డ్రోన్ టెక్నాలజీస్'పై నిర్వహిస్తున్న ఐదు రోజుల (19 నుంచి 23వ తేదీ వరకు) బూట్ క్యాంపు ప్రారంభోత్సవంలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొన్నారు.మానవ రహిత ఎయిర్ క్రాఫ్ట్ సిస్టమ్స్ (యూఏఎస్) లేదా డ్రోన్, అనుబంధ సాంకేతికతలలో సామర్థ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో మెయిటీస్ స్వాయాన్ కార్యక్రమంలో భాగంగా ఈ క్యాంపు నిర్వహిస్తున్నట్టు ఆయన చెప్పారు. ఇందులో భాగంగా, అభివృద్ధి చెందుతున్న యూఏవీ సాంకేతికతలపై దృష్టి సారించిన సీ-డాక్ హైదరాబాదు, ఒక విస్తృతమైన ఆచరణాత్మక శిక్షణా కార్యక్రమాన్ని గీతంలో ఏర్పాటు చేసిందన్నారు.ఈ ఐదు రోజుల కార్యక్రమ లక్ష్యాలు, డ్రోన్ల వర్గీకరణ, అందులోని భాగాలు, చేయదగిన, చేయకూడని పనులు, వాడే విధానాలు, వినియోగించే సాంకేతిక పరిజ్ఞానంతో పాటు డ్రోన్ టెక్నాలజీ యొక్క ఔచిత్యాన్ని విద్యార్థులకు ప్రణయ్ వివరించారు. స్వాయాన్ జాతీయ డ్రోన్ కార్యక్రమం, దాని కీలక ప్రయోజనాలు, కార్యకలాపాలు, అభ్యాస విధానం, శిక్షణ కార్యక్రమ వివరాలు, ఆశిస్తున్న ఫలితాలను ప్రణయ్ వివరించారు. ఆయనకు సీ-డాక్ ప్రాజెక్టు ఇంజనీరు టీ.ఏ.అశ్విన్, ప్రాజెక్టు అసోసియేట్ సి.మనీజలకు సహకరించారు.ఈ ఐదు రోజుల కార్యక్రమంలో డ్రోన్ సాంకేతికత, డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) నిబంధనలు, డ్రోన్ డైనమిక్స్, సెన్సార్లు, విడిభాగాలు, నియంత్రణ, ఆచరణాత్మక వినియోగం, భద్రత, ప్రతిఘటనలు, డ్రోన్ అసెంబ్లింగ్, ఫ్లయింగ్, డ్రోన్ సిమ్యులేషన్ సాధనాల యొక్క ప్రాథమిక అంశాలపై అవగాహన కల్పిస్తారు. దీనిని విజయవంతంగా పూర్తిచేసిన విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలను జారీచేస్తారు.ఈ శిక్షణ ముగిసే సమయానికి, విద్యార్థులు డ్రోన్లపై ప్రధాన భావనాత్మక అవగాహన, ఆచరణాత్మక సాంకేతిక నైపుణ్యాలు, పరిశ్రమలో వినియోగం, నియంత్రణలపై లోతైన అవగాహన, ఇతరులతో పరిచయాలు, మంచి కెరీర్ ను ఎంచుకునేందుకు తోడ్పడడంతో పాటు ఆవిష్కరణ, వ్యవస్థాపకతకు దారితీసేలా ప్రేరేపిస్తున్నారు.ముందుగా, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి వక్తలను స్వాగతించగా, నిర్వాహకురాలు డాక్టర్ డి. అనిత వారిని విద్యార్థులకు పరిచయం చేశారు. సహ-నిర్వాహకుడు డాక్టర్ సీహెచ్. ప్రవీణ్ కుమార్ ఈ క్యాంపును సమన్వయం చేస్తున్నారు.

# నాలుగో తరగతి ఉద్యోగాల జిల్లా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ.

**ఉద్యోగులు ప్రభుత్వ యంత్రాంగానికి పునాది లాంటివారు.**

**నిబద్ధతతో విధులు నిర్వహించడం వల్లే పాలన ప్రజలకు చేరువవుతుంది.**

**ఉద్యోగుల సంక్షేమం కోసం సంఘం నిరంతరం కృషి.**

**వేతనాలు, సేవా భద్రత, ఇతర సంక్షేమ అంశాలపై ప్రభుత్వానికి వినతులు అందిస్తాం.**

**జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య.**



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**

తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగాల జిల్లా సంఘం (సంగారెడ్డి జిల్లా) ఆధ్వర్యంలో నూతన సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ఘనంగా ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, నాలుగో తరగతి ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య మాట్లాడుతూ నాలుగో తరగతి ఉద్యోగులు ప్రభుత్వ యంత్రాంగానికి పునాదిలాంటి వారని పేర్కొన్నారు. వారు నిబద్ధతతో విధులు నిర్వహించడం వల్లే పాలన ప్రజలకు చేరువవుతోందని తెలిపారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దశలవారీగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటోందని చెప్పారు.సంఘ నాయకులు మాట్లాడుతూ నాలుగో తరగతి ఉద్యోగుల సంక్షేమం కోసం సంఘం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. వేతనాలు, సేవా భద్రత, ఇతర సంక్షేమ అంశాలపై ప్రభుత్వానికి వినతులు అందజేస్తామని పేర్కొన్నారు. ఉద్యోగుల ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యమవుతుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలోజిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు జావిద్ ఆలీ టీఎన్జీవో జిల్లా కార్యదర్శి రవి, కోశాధికారి శ్రీనివాస్, టీఎన్జీవో పట్టణ అధ్యక్షులు వెంకటేశం, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎండి షరీఫ్, సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జే నాగరాజు, సహాయ అధ్యక్షులు పి అశోక్, కార్యవర్గ సభ్యులు, సంగారెడ్డి పట్టణ అధ్యక్షులు వి. పండరి, పి శ్రీకాంత్, జహీరాబాద్ తాలూకా అధ్యక్షులు ఏ దయాకర్, ఎండి ఎక్బాల్, ఏ శ్యామ్ రావు పటాన్ చెరు తాలూకా అధ్యక్షులు ఎస్ ఆబెల్ కార్యదర్శి, జోగిపేట్ అధ్యక్షులు తాలూకా బి.హరీష్ కుమార్, మహమ్మద్ రఫీ కార్యదర్శి, నారాయణఖేడ్ అధ్యక్షులు తాలూకా నర్సింలు, జి .బాగన్న కార్యదర్శి, నాలుగో తరగతి జిల్లా సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం కోటి మంది మహిళలకు కోటీశ్వరులను చేయాలని లక్ష్యంలో భాగంగ నారాయణఖేడ్ పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలను 3236700 రూపాయలచెక్కులను సోమవారం పంపిణీ మరియు మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరాలను చేయాలని ఉద్దేశంలో భాగంగా మహిళలకు ఇందిర మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను ఇచ్చి మహిళలు ఆర్థికంగా బలపరచాలని తెలంగాణ ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే అన్నారు మహిళలకు నాణ్యమైన చీరలను అందించాలని ఉద్దేశంలో భాగంగా ఇందిరమ్మ చీరాల పంపిణీ చేయడం జరిగిందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట మున్సిపల్ అధికారులు మరియు మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళా స్వయం సహాయక సంఘం సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# నూతన సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ కాలువలకు శంకుస్థాపన్ చేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని శివనగర్ కాలనీ, నెహ్రూ నగర్ లో నూతన సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ కాలువలకు శంకుస్థాపన చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్, మాజీ మున్సిపల్ వైస్ దారం శంకర్ సెట్, మాజీ ఎంపిటిసి లు పండరి రెడ్డి ముంతాజ్ సెట్ తాహెర్ అలీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ సర్పంచ్ ఈశ్వరప్ప పిఏసిఎస్ చైర్మన్ అశోక్ పాటిల్, మాజీ కౌన్సిలర్లు హనమశేడ్లు, వివేకానంద, సద్దాం, మజీద్ కే.సంజీవ్ రెడ్డి, మొయినుద్దీన్, గౌస్ చిస్తి, మారుతి, పండరి నాయక్ మరియు మున్సిపల్ పట్టణ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు..

**-ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**

**-తొలి విడత నిర్మాణాల పూర్తికి ప్రభుత్వ కసరత్తు..**

**-లబ్ధిదారుల గృహప్రవేశానికి హాజరైనా ఎమ్మెల్యే**





**బెజంకి,మేజర్ న్యూస్:**
రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరంతర ప్రక్రియగా జరుగుతుందని,ఇప్పటికే మొదటి విడతలో 4.5 లక్షల ఇళ్లు మంజూరు కాగా 3 లక్షల ఇళ్లు వివిధ దశలో ఉన్నాయని వాటిని పూర్తి చేసి వచ్చే ఉగాదికి లక్ష ఇళ్ల గృహప్రవేశాలు జరిపించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని మరో విడత ఏప్రిల్ లో ఇవ్వనున్నట్లు మానకొండూరు ఎమ్మెల్యే,టిపిసిసి ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు.మండల కేంద్రంతో పాటు చీలాపూర్ గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయిన లబ్ధిదారుల గృహప్రవేశానికి సోమవారం ఎమ్మెల్యే హాజరై ఆయా గ్రామాల సర్పంచులు స్థానిక నాయకులతో కలిసి ఇళ్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.వచ్చే ఏప్రిల్ నాటికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభమవుతాయని,ఇంటి స్థలం లేని నిరుపేదలకు ప్రభుత్వం త్వరలో శుభవార్త చెప్పబోతుందన్నారు.అర్హులైన పేదలందరికీ ఇల్లు ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్,ఎమ్మార్వో శ్రీకాంత్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ,మండలాధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య,సర్పంచుల ఫోరం అధ్యక్షులు గూడెల్లి శ్రీకాంత్,ఉపాధ్యక్షుడు పులి రమేష్,సర్పంచులు బొల్లం శ్రీధర్,శానగొండ స్వరూప, ఏఎంసీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,ఆలయ చైర్మన్ జెల్ల ప్రభాకర్,నాయకులు బైరా సంతోష్,పులి సంతోష్,శానగొండ శరత్, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మారెడ్డి పల్లి గ్రామంలో గ్రామ సభ

**కొండపాక, మేజర్ న్యూస్ :**



సిద్దిపేట జిల్లా కొండపాక మండలం తిమ్మారెడ్డి పల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కొయ్యడ వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో మొదటి గ్రామ సభ నిర్వహించారు. ఈ సభకు పాలకవర్గంతో పాటు గ్రామ స్థాయిలో వివిధ శాఖల అధికారులు హాజరై ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రంలో ఉన్న బిల్డింగ్, మౌలిక వసతుల సమస్యలను వివరించారు. అలాగే గ్రామంలో కోతుల బెడద , వంటి వివిధ రకాల సమస్యలు సర్పంచ్, పాలక వర్గం దృష్టికి తీసుకు వచ్చారు. ప్రజలు, పాలకవర్గం సభ్యులు గ్రామ స్థాయి అధికారులతో కలిసి అన్ని సమస్యలు పరిష్కరిస్తామని సర్పంచ్ తెలిపారు. హై స్కూల్ విద్యార్థులకు ఏండ్ల తరబడి ఎదురవుతున్న మంచినీటి సమస్యను సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా... స్పందించి నీటి సమస్య తీర్చిన సర్పంచ్ కి పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్నమణి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులంతా సహకరిస్తేనే గ్రామం అభివృద్ధి చెందుతుందని కావున ప్రతి ఒక్కరూ సహకరించి గ్రామ అభివృద్ధికి ముందుకు రావాలని సర్పంచ్ కోరారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆరే క్షత్రియ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**కొండపాక, మేజర్ న్యూస్ :**

అంకిరెడ్డిపల్లి గ్రామ ఆరే క్షత్రియ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా రాసుల నరేందర్ ఉపాధ్యక్షులుగా కుసుంబ కరుణాకర్, కాంటోరి నర్సింగరావు, ప్రధాన కార్యదర్శిగా బాసుపాల మధుసూదన్ కోశాధికారిగా దుర్కునాల వెంకటేశం, కార్యదర్శులుగా కుసుంబ నవీన్, కుసుంబ శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులుగా వాసరి రాజు, కాంటోరీ రాజు, బాసుపాల కృష్ణ హరి, కరడపల్లి నవీన్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు నరేందర్ రావు మాట్లాడుతూ.. ఆరే క్షత్రియ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని, సమాజ సేవా కార్యక్రమంలో ముందుండి గ్రామంలో సేవా కార్యక్రమాలు అందిస్తామని తెలిపారు. సంఘంలో ఉన్న పేదవారికి అన్ని విధాలుగా సహకారం అందిస్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన సభ్యులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



## జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు విద్యార్థిని ఎంపిక.....

**మద్దూర్/మేజర్ న్యూస్....**




మద్దూరు మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న బానోతు ఐశ్వర్య జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కోట నరేందర్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ 2025 డిసెంబర్ నెలలో కోస్గి లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి ఎస్జిఎఫ్ అండర్ 17 విభాగంలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 19 నుండి 23 వరకు గుజరాత్ రాష్ట్రంలోని సోమనాథ్ లో నిర్వహించారు జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. అనంతరం జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని ఐశ్వర్య ను పాఠశాల ఉపాధ్యాయ బృందం ఫిజికల్ డైరెక్టర్ ప్రేమ్ కుమార్ అభినందించారు.

## పారిశ్రామికవేత్త చంద్ర రెడ్డి భార్య లక్ష్మి ప్రథమ వర్ధంతికి వచ్చిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**మర్కుకు మేజర్ న్యూస్:**
ప్రస్తుత పారిశ్రామికవేత్త ఇనకొండ చంద్రారెడ్డి సతీమణి ఇనకొండ లక్ష్మి ప్రథమ వర్ధంతి సందర్భంగా సోమవారం మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలోని చంద్రారెడ్డి గార్డెన్ లో నిర్వహించిన కార్యక్రమానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఇనకొండ లక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పారిశ్రామిక వేత చంద్ర రెడ్డికి లక్ష్మీ చేసిన సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ఆమె సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానిక ప్రజాప్రతినిధులు మర్కుక్ మండల బి ఆర్ఎస్ బీసీసే ల్ అధ్యక్షుడు మేక ల కనకయ్య పాల్గొని ఘనంగా నివాళు లు అర్పించారు.

## రోడ్డు భద్రతా పై అవగాహన

**మేజర్ న్యూస్, నంగునూరు:-**



జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల పురస్కరించుకుని సోమ వారం రాజగోపాల్ పేట ఎస్సై టి .వివేక్ సిబ్బందితో కలిసి నంగునూరు మండల కేంద్రంలో వాహనదారులకు అవగాహన కల్పించారు.యువకులకు , ప్రజలకు ట్రాఫిక్, రోడ్డు నిబంధనల గురించి మాట్లాడారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనకు సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని వివరించారు. పోలీస్ సిబ్బంది యాదవ రెడ్డి, అజయ్, రమేశ్, శ్రీను పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు 'చేయూత'

**346 మంది మహిళా సంఘాలకు 90,24,810 వడ్డీ రూపాయల చెక్కు అందజేత**

**మెదక్ పట్టణంలో వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం.**

**శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు.**





**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....**

మెదక్ పట్టణంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సోమవారం ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ, మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమానికి మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు పాల్గొని మహిళలకు చెక్కులు, చీరలు పంపిణీ చేశారు.పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం మహిళా లోకంలో నూతన ఉత్సాహాన్ని నింపింది.ఈ కార్యక్రమం లో 346 స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు పథకం ద్వారా మొత్తం రూ.90,24,810 విలువైన డబ్బుల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మెదక్ శాసనసభ్యులు డాక్టర్ మైనాంపల్లి రోహితరావు మాట్లాడుతూ,..“మహిళల ఆర్థిక అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ప్రతి కుటుంబానికి వెన్నెముక మహిళే. ఒక ఇంటి అభివృద్ధి ఆ ఇంటి మహిళ ఆర్థిక స్థితిగతుల పైనే ఆధారపడి ఉంటుంది. అందుకే మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తోందన్నారు. మెదక్ నియోజకవర్గానికి 120 కోట్ల నిధులు తెచ్చామన్నారు. మెదక్ విద్యాభివృద్ధికై రామాయంపేటలో 200 కోట్ల రూపాయలు వెచ్చించి యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూలు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.ఈ నిధులను మీ చిన్న వ్యాపారాలకు, పిల్లల భవిష్యత్తుకు పెట్టుబడిగా మలచుకోవాలి. గతంలో వడ్డీలు కట్టలేక మహిళా సంఘాలు ఎదుర్కొన్న ఇబ్బందులు నాకు తెలుసు. కానీ ఇప్పుడు అలాంటి భయం అవసరం లేదు. పైసా వడ్డీ లేకుండా ప్రభుత్వం మీకు అండగా నిలుస్తోంది.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి మహిళ ఒక పారిశ్రామికవేత్తగా ఎదగాలి. మహిళా సాధికారత విషయంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడదు. మెప్మా ద్వారా ఇలాంటి మరిన్ని పథకాలను నేరుగా మీ దరికి తీసుకొస్తాం.మెదక్ అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెడతాం,” అని తెలిపారు.“ప్రభుత్వం అందిస్తున్న రుణాలను మహిళలు సరైన మార్గంలో పెట్టుబడి పెట్టి ఆర్థికంగా స్థిరపడాలి. రుణాలను సకాలంలో చెల్లించడం ద్వారా భవిష్యత్తులో మరిన్ని నిధులు పొందే అవకాశం ఉంటుంది. జిల్లా యంత్రాంగం మహిళా సంఘాల బలోపేతానికి ఎల్లప్పుడూ సహకరిస్తుంది,” అని పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లాలోని 854 మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పథకం ద్వారా మూడు కోట్ల 94 లక్షల వడ్డీ డబ్బులు పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిమెప్మా పిడి హన్మంత్ రెడ్డి, టౌన్ మిషన్ కోఆర్డినేటర్ సునీత పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాధర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్ రావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్ కాంగ్రెస్ నేతలు తోడుపునూరి శివ రామకృష్ణ, దుర్గాప్రసాద్,బొద్దుల కృష్ణ లింగం, వసంత్ రాజ్,గోదల సాయి, నిఖిల్, అంజాద్, దయా సాగర్, ఉమర్, పోచేందర్,జ్యోతి,గోదల కృష్ణ వివిధ శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. లబ్ధి పొందిన మహిళలు ప్రభుత్వానికి,మెదక్ ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ రావు కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు.మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో 11మంది లబ్ధిదారులకు సుమారు రూ 5 లక్షల విలువ సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్య, వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పేదల వైద్యం కోసం ఎంతైనా ఖర్చు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం పట్టణ సీనియర్ నాయకులు మందుగుల గంగాధర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్ రావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్ కాంగ్రెస్ నేతలు తోడుపునూరి శివ రామకృష్ణ, దుర్గాప్రసాద్,బొద్దుల కృష్ణ లింగం, వసంత్ రాజ్,గోదల సాయి, నిఖిల్, అంజాద్, దయా సాగర్, ఉమర్,హరిత నర్సింగ్ రావ్, గాడి రమేష్, గూడూరి ఆంజనేయులు గౌడ్, పోచేందర్,జ్యోతి,గోదల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జోన్ ను చార్మినార్ జోన్ కలపాలని ఆర్డీవోకు వినతి పత్రం



**తూప్రాన్ మేజర్ న్యూస్**

తూప్రాన్ డివిజన్ కేంద్రంలోని సోమవారం తూప్రాన్ ఆర్డీవోకు జయ చంద్రారెడ్డి కి మెదక్ జిల్లాను చార్మినార్ జోన్లో కలపాలని రెవెన్యూ, డివిజన్ సిబ్బంది ఆర్డివో జయచంద్ర రెడ్డికి ఈ నీతి పత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలో డివిజన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ చీరల పంపిణీ....

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్..**



మండల కేంద్రంలో సోమవారం ఉమ్మడి కొండపాక మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు పొద్దుటూరి శ్రీనివాస్ శివలింగ్ కృష్ణమూర్తి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారత లక్ష్యంగా ప్రారంభించిన ఇందిరమ్మ చీరల పంపిణీ పథకం ద్వారా 18 ఏళ్లు నిండిన ప్రతి అర్హతగల మహిళకు ఉచితంగా నాణ్యమైన చీరలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కొంతం కరుణాకర్ వివోలు మహిళలు పాల్గొన్నారు.

## దుద్దెడలో షటిల్ టోర్నమెంట్

**కొండపాక, మేజర్ న్యూస్ :**



దివంగత బరిగె స్వామి జ్ఞాపకార్థం ఈనెల 22 నుంచి దుద్దెడ గ్రామస్థాయి షటిల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గూడెపు శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలపై మక్కువ కలిగి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఈనెల 22 సాయంత్రం వరకు తమ పేర్లను నమోదు చేసుకోవాలని, అదే రోజు డ్రా తీయడం జరుగుతుందని తెలిపారు. టోర్నీలో ప్రతిభ కనబరిచిన వారికి నగదుతో పాటు ట్రోఫీని కూడా అందజేయడం జరుగుతుందన్నారు. కావున ఈ అవకాశాన్ని షటిల్ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## పశువులకుఉచిత గర్భకోశ నివారణ శిబిరం:

**సూర్య మేజర్ న్యూస్.**



మెదక్ జిల్లా కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు, జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ వెంకటయ్య ఉచిత గర్భకోశ నివారణ శిబిరం ప్రారంభించారు డాక్టర్ వెంకటయ్య మాట్లాడుతూ పశువులలో వచ్చే సీజన్ వ్యాధులు రాకుండా వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలని పాడి పశువులలో గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు చేయించుకొని సకాలంలో చూడికట్టేలా చూసుకోవాలన్నారు ఎద లక్షణాలను గుర్తించి గోపాలమిత్ర ద్వారా కృత్రిమ గర్భధారణ చేయించుకోవాలని కృత్రిమ గర్భధారణ చేయించుకోవడం వలన మేలు జాతి దుడలు జన్మిస్తాయని అన్నారు కార్యక్రమంలో రంగంపేట్ పశు వైద్య అధికారి డాక్టర్ ప్రియాంక ఈ కార్యక్రమంలో పశువులను పరిశీలించి మందులు ఇవ్వడం జరిగింది లేగ దూడలకు నట్టల నివారణ మందులు తాగించడం జరిగింది మెదక్ జిల్లా గోపాల మిత్ర సూపర్ వైజర్ యం.శ్రీనివాస్ రెడ్డి గోపాల మిత్రులు మానయ్య , శ్రీకాంత్ , ప్రవీణ్ , విజయ్ కుమార్ సిబ్బంది నరేష్ మరియు ఉపసర్పంచ్ ఆర్య రవీందర్ మరియు గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు

సూర్య

# నిష్పక్షపాతంగా గ్రామాల్లో పని చేయాలి

పల్లె పాలనపై పట్టు సాధించాలి
పల్లెలో సుపరిపాలన బాటలు దిశగా అడుగులు
సర్పంచుల పని తీరుపై రాష్ట్రశీలో గ్రామాలకు గుర్తింపు
గ్రామాల్లోని సర్పంచులు గ్రూప్ రాజకీయాలకు దూరంగా ఉండాలి
పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృధి చేయాలి
నిరుపేదల అభివృద్ధి సర్పంచులతోనే సాధ్యం
గ్రామం అంటేనే స్వచ్ఛమైన వాతావరణం
గ్రామ స్థాయిలో రాజకీయ పార్టీలకు అతీతంగా మంచి - చెడుల న్యాయ నిర్ణేత సర్పంచ్ లే
వార్డులలో ఓటు వేసిన వారిని...ఓటు వేయని వారిని ప్రభుత్వ పథకాల్లో సమాన స్థాయిలో చూడాలి
కుల ,మత ,జాతి రాగద్వేశాల కు అతీతంగా పని చేయాలి
బాల్య వివాహాలు,బాల కార్మిక వ్యవస్థ,కుల నిర్మూలన,మూఢనమ్మకాల నిర్మూలనలో సర్పంచ్ లదే కీలక పాత్ర
నూతన సర్పంచుల శిక్షణ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....**

మెదక్ పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం నూతన సర్పంచుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరైనారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ..ఈ శిక్షణ కార్యక్రమం పాపన్నపేట,నర్సింగి,మెదక్ ,హవేలీఘనాపూర్ (4 ) మండలం లోని దాదాపు 100 మంది సర్పంచులకు 5 రోజులపాటు శిక్షణ కార్యక్రమం జరుగుతుందని,ఈ శిక్షణ కార్యక్రమం లో సర్పంచులు పంచాయతీ చట్టాలపై పూర్తి అవగాహన చేసుకోవాలన్నారు.పంచాయతీ రాజ్ చట్టం లోని గ్రామ పాలన విధులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక నిర్వహణ, గ్రామాభివృద్ధి పథకాలు వంటి,విపత్తుల సమయం లో సర్పంచ్ ల పాత్ర, డిజిటల్ సైన్, ఆదర్శ గ్రామపంచాయతీ ల నిర్మాణం తదితర అంశాలపై సర్పంచ్‌ల బాధ్యతలపై అవగాహన కల్పించడం జరుగుతుందని,పంచాయతీ రాజ్ చట్టం లోని ప్రతీ అంశాన్ని సర్పంచ్ లు అవగాహన కలిగి ఉండాలన్నారు.విద్య, వైద్యం నిరుపేదల కు అందేలా సర్పంచ్ లు కృషి చేయాలన్నారుమానవత్వ కోణం లో పని చేయాలనీ సూచిస్తుడిజిటల్ గవర్ననెన్స్ కి దోహద పడాలన్నారు.కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు, మోరల్ స్కిల్స్, తదితర అంశాల పైన కూడా సర్పంచ్ లకు అవగాహన ఉండాలన్నారుగ్రామాల్లోని సర్పంచు లు గ్రూప్ రాజకీయాలకు అతీతంగా ఉండాలన్నారు.పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృధి చేయాలనీ,నిరుపేదల అభివృద్ధి సర్పంచులతోనే సాధ్యం అవుతుందని,గ్రామం అంటేనే స్వచ్ఛమైన వాతావరణం అని వివరించారు.గ్రామ స్థాయిలో రాజకీయ పార్టీలకు అతీతంగా మంచి - చెడుల న్యాయ నిర్ణేత సర్పంచ్ దే అని అన్నారు.వార్డులలో ఓటు వేసిన వారిని...ఓటు వేయని వారిని ప్రభుత్వ పథకాల్లో సమాన స్థాయిలో చూడాలన్నారు.కుల ,మత ,జాతి రాగద్వేశాలు ఉండొద్దు అని,బాల్య వివాహాలు,బాల కార్మిక వ్యవస్థ,కుల నిర్మూలన,మూఢనమ్మకాల నిర్మూలనలో సర్పంచ్ లదే కీలక పాత్ర అని స్పష్టం చేశారు.వివిధ శాఖల తో సమన్వయం చేసుకొని, రోడ్డు నిర్మాణాలు ఇతర గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో పోటీ పడాలన్నారు. గ్రామాల్లో ఎన్నికలు రాజకీయ పార్టీల గుర్తులమీద కావని స్వతంత్రంగా గుర్తులు కేటాయిపు ద్వారా జరగడం గ్రామాల్లో రాజకీయాలు ,గ్రూప్ తగాదాలు లేకుండా చూడడమే అన్నారు చట్టం ముఖ్య ఉద్దేశం అన్నారు.గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి,సామాజిక అభివృద్ధి సాధించేలా చూడాలన్నారు. గ్రామాల్లో మరుగు దొడ్లు ఉపయోగించాలన్నారు. మరుగు దొడ్లు లేకపోతే కట్టించే ఏర్పాట్లు చేయాలన్నారు.ఎప్పటికప్పుడు చెత్త సేకరణ,పిచ్చి మొక్కల తొలగింపు,వర్షాకాలంలో నీటి నిల్వ తొలగింపు,సీజనల్ అంటూ వ్యాధుల రాకుండా ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలన్ని సర్పంచులు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ అడిషనల్ కమిషనర్ పి రవీందర్, డి పి వో యాదయ్య, జెడ్పి సీఈఓ ఎల్లయ్య డిఆర్డిఓ శ్రీనివాసరావు, మాస్టర్ ట్రైనర్ లు డి ఎల్ పి వో సురేష్, సాయిబాబా, ఎం పి డి ఓ లు చిన్న రెడ్డి, షాజీవోద్దీన్,తిరుపతి రెడ్డి,మోజామ్, మహిపాల్ రెడ్డి, ముజీబ్, సర్పంచ్ లు ,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు






## ప్రజావాణిలో ఏడు దరఖాస్తులు..

**పెద్ద శంకరంపేట.. మేజర్ న్యూస్**

పెద్ద శంకరంపేట తాసిల్దార్ కార్యాలయం ఆవరణలోని రైతు వేదికలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఏడు దరఖాస్తులు స్వీకరించినట్లు పేట తాసిల్దార్ శ్రీనివాస్ వివరించారు. ప్రజావాణిలో స్వీకరించిన వాటి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో క్రాంతి కుమార్. మండల విద్యాధికారి వెంకటేశం. ఏపీఓ సంతోష్ కుమార్ ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు...

# పదవతరగతిలో శత శాతం ఉత్తీర్ణత సాధించాలి



**పాపన్నపేట మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని కొడపాక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థులతో మాట్లాడారు సేలబస్ ఎంత వరకు అయింది? ఎలా చదువుతున్నారు? హాజరు ఎలా ఉంది ? అని అడిగారు.సోషల్ మీడియా కు దూరంగా ఉండి చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు.

అనంతరం కొడపాక గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పదవ తరగతి లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి పై స్పెషల్ ఫోకస్ పెట్టాలని ,విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా రావాలన్నారు. విద్యార్థులు ఏ సబ్జెక్టు లలో వెనకబడి ఉన్నారో తెలుసుకొని వారి పై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు.అనంతరం కొడపాక గ్రామంలో నూతనంగా నిర్మింస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి ... నిర్మాణాలు త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. -

## ఖోఖో లో కుర్తివాడకు ప్రథమ స్థానం



**పాపన్నపేట మేజర్ న్యూస్:**

సంగారెడ్డిలోని డా. బీఆర్ అంబేద్కర్ మైదానంలో ఈనెల 17 నుంచి 19 వరకు జరిగిన "సంసద్ ఖేల్ మహోత్సవ్ 2026" క్రీడా పోటీల్లో కుర్తివాడ యువకులు సత్తా చాటారు. ఖోఖో విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి, ట్రోఫీతో పాటు రూ.25,000 రివార్డును కైవసం చేసుకున్నారు. ట్రోఫీ మరియు రూ.25,000 చెక్కును మెదక్ ఎంపీ రఘునందన్ రావు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ పోటీల్లో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని 15-17 ఏళ్ల లోపు వయస్సు గల క్రీడాకారులు పాల్గొన్నారు. గ్రామానికి చెందిన క్రీడాకారులు దినేష్ గౌడ్ (కెప్టెన్), అనిల్ పెంటయ్య, నవదీప్, రితీష్, మహేష్, జెట్సన్, ప్రవీణ్, ప్రదీప్, జస్వంత్, శివానంద, ఆంజనేయులు, ఆకాష్, వంశీ, రఘునాథ్, విజయ్ (కోచ్), హరీష్ (కోచ్) అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి ప్రథమ స్థానంలో నిలవడం పట్ల గ్రామస్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు.

## అమీన్ పూర్ లో దొంగల బీభత్సం...

**తాళాలు పగలగొట్టి భారీ చోరీ...**

**పండక్కి ఊరెళ్ళిన ఇళ్లల్లో చోరీల పరంపర...**

**సంక్రాంతి వేల దొంగల పంజా... ఖాళీ ఇల్లే టార్గెట్...**

**పథకం ప్రకారం ఆరు ఇళ్లను టార్గెట్ చేసిన దుండగులు...**

**14 తులాల బంగారం, 12 తులాల వెండిని ఎత్తుకెళ్లిన దుండగులు...**

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**





అమీన్ పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని పటేల్ గూడా బీహెచ్ఈఎల్ మెట్రో ఎన్ క్లేవ్ రోడ్ నెంబర్ 6 లోని నర్సింగ్ రావు, ధనుంజయ్, రాజ్ కుమార్, మరికొన్ని ఇళ్లల్లో చోరీకి పాల్పడ్డ ఇద్దరు దొంగలు,ఆదివారం తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి 5 గంటల వరకు దొంగతనాలు జరిగినట్టు సీసీ ఫుటేజీలో దొంగలకు కదలికలు నమోదయ్యాయి. ఆదివారం మధ్యాహ్నం ఇళ్లకు చేరుకొని గుర్తించిన బాధితులు వెంటనే అమీన్పూర్ పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## శాస్త్రీయ ఆవిష్కరణలతో అభివృద్ధి దిశగా కొత్త భవిష్యత్తు వైపు పయనిస్తున్న భారత్



